క్లుప్తంగా

కసుకుర్తి పద్మావతికి వరికూటి నివాళి



పద్మావతి మృతదేహానికి నివాళులర్పిస్తున్న అశోక్‌బాబు

టంగుటూరు: వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు వ్యక్తిగత సహాయకుడు కసుకుర్తి నవీన్ మాతృమూర్తి పద్మావతి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. టంగుటూరులోని నివాసంలో ఆమె మృతదేహానికి వరికూటి అశోక్‌బాబు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వైఎస్సార్ టీఎఫ్ నాయకుడు సూదనగుంట వెంకటస్వామి, కొండపి ఏఎంసీ డైరెక్టర్లు టంగుటూరి రామకృష్ణ, కొమ్ము సురేంద్ర, తన్నీరు వీరనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



క్రీడా దుస్తులు అందిస్తున్న దాతలు

టంగుటూరు: మండలంలోని మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 30 మంది విద్యార్థులకు ఒంగోలుకు చెందిన దత్తసాయి క్యాటరింగ్ మౌలాలి, ప్రసాద్ ఈవెంట్స్ ప్రొప్రైటర్ ప్రసాద్ క్రీడా దుస్తులను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా దాతలను పాఠశాల హెచ్ఎం ఆదినారాయణ, పీడీ కౌసల్య, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర ఖోఖో పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

పీసీపల్లి: గత నెలలో పంగులూరులో జరిగిన అండర్ 17 బాలుర ఖోఖో ఎంపికలో జెడ్పీ ఉన్నత పాఠశాల పెదయిర్లపాడు విద్యార్థి ఎక్కంటి వెంకటేశ్వర రెడ్డి ప్రకాశం జిల్లా ఖోఖో జట్టుకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ప్రకాశం జిల్లా తరుపున ఎంపిక కావడంపై ప్రధానోపాధ్యాయుడు ఎస్ ఏ సుబాన్, ఉపాధ్యాయులు అభినందించారు. వచ్చే నెలలో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల పీడీ పూజల ప్రసాద్ తెలిపారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు...



క్రీడాకారులతో హెచ్ఎం, పీడీ, ఉపాధ్యాయులు

కనిగిరి రూరల్: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని దిరిశవంచ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఎస్ఎన్ పాడు మండలం మంగమూరు లో జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ సెలక్షన్స్‌లో దిరిశవంచ పాఠశాలకు చెందిన విద్యార్థులు నీలిమా, అశ్రుజ, ప్రసన్న, హరికావ్య, వి.సందీప్, సాయి వరప్రసాద్, ఎస్ నవీన్‌లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్ జ్యోతి బాబు తెలిపారు. క్రీడాకారులను హెచ్ఎం వి. శ్రీనివాసులు, పీడీ జ్యోతి బాబు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు అభినందించారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం

జరుగుమల్లి: రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో చిరికూరపాడు విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారని హెచ్ఎం డి.అనూరాధ తెలిపారు. ఏపీ సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నంద్యాల జిల్లా మహానందిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చిరికూరపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు కె.రాజశేఖర్, ఎద్దు నివాస్ ప్రతిభ చూపి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను హెచ్ఎంతో పాటు పీడీ మురళీమోహన్ ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

వెలిగండ్ల: ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని మొగళ్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అన్నారు. ఇలాంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రోగులను పరీక్షించి మందులు ఉచితంగా అందజేశారు. శిబిరంలో ఎమ్మెల్యే మధుసూదన్‌యాదవ్ బీపీ, హార్ట్ బీట్ చూయించుకున్నారు. ఎంపీడీఓ టి. సుకుమార్, సర్పంచ్ ఎం లక్ష్మీ, ఎంపీటీసీలు స్వప్న, డి జనార్దన్ రెడ్డి, ప్రముఖ వైద్యులు పెరుగు మురళీకృష్ణ, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ ఏ సృజన, సునీత, హైమావతి, ఎంఈఓలు దాసుప్రసాద్, దేవిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పామూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో పేదలందరికీ మెరుగైన వైద్యం అందుతుందని తహసీల్దార్ ఆవుల సురేష్, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న సురక్షను ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో 342 మందికి వైద్యులు పరీక్షించి మందులు అందజేశారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచే సిన స్టాళ్లను పరిశీలించారు. వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, ఖాదర్‌బాషా, సర్పంచ్ అల్లూరి రాగమ్మ, ఈఓఆర్డీ కేవీఎల్.శ్రీనివాసరావు, వైద్యులు, ఇతర నేతలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలోని సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ, తహసీల్దార్ ప్రారంభించారు. శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు 400 మందిని పరీక్షించి మందులు అందజేశారు. తహసీల్దార్ ఎస్.హరిబాబు, ఎంపీడీఓ కె.లలిత, ఎంఈఓ ఎస్.రమణయ్య, హెచ్ఎం కె.పద్మావతి, సర్పంచ్ భర్త మారంరెడ్డి రవేంద్రలు పర్యవేక్షించారు. స్థానిక మెడికల్ అధికారి ప్రతాప్, సందీప్, వైద్య సిబ్బంది, రాజేష్, చెన్నయ్య, ఏఓ క్రిష్ణారావు, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శి శ్రావణ సంధ్యాలు, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీలు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది సచివాల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

సీఎస్‌పురం (పామూరు): జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్ అన్నారు. మండలంలోని డీజీపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ, ప్రత్యేకాధికారి మాట్లాడుతూ సీయం జగన్మోహన్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేనివిధంగా కార్పొరేట్ వైద్యసేవలను పేదల దరిచేర్చారన్నారు. జిల్లాకో వైద్యశాలను ఏర్పాటుచేస్తూ మెరుగైన వైద్యంను పేదలదరిచేర్చుతున్నాడన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, పార్టీయూత్ మండల అధ్యక్షుడు మేడబోయిన అటీలయ్య, సచివాలయ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, ఎంపీటీసీ మితికాల గురవయ్య, సర్పంచ్ కృపారావు, స్థానిక సచివాలయ కన్వీనర్ సీహెచ్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



బోగనంపాడులో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

పీసీపల్లి: జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని తలకొండపాడులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, శీలం సుదర్శనం, ఎంఈఓ శ్రీనివాసాచారి, డాక్టర్ రాజ్యలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే జగనన్న లక్ష్యం

- వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

కొండపి(సింగరాయకొండ): పేదలు ఆరోగ్యంగా జీవించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రూపొందించారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. కొండపి మండలం అనకర్లపూడి హెల్త్ సెంటర్ వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వరికూటి పాల్గొన్నారు. వరికూటి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆస్పత్రులను చిన్నచూపు చూశారని, కాని నేడు 104 వాహనం ద్వారా ప్రజలకు గ్రామ గ్రామాన ఆరోగ్య సేవలు అందించడంతో పాటు ఆస్పత్రుల్లో 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని వివరించారు. వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. వరికూటి బీపీ, రక్తపరీక్ష చేయించుకున్నారు. 347 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ పి.అనూష తెలిపారు. డాక్టర్లు లీనారాఫెల్, డి.కీర్తి, నిఖిల్ , సర్పంచ్ ధనలక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పోకూరి కోటయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, వైస్ ఎంపీపీ వేముల ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: పేదవాడు వైద్యానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఆరోగ్యంగా జీవించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ భగీరథి పేర్కొన్నారు. మండలంలోని ఊళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైద్య శిబిరంలో 587 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని డాక్టర్ కె.ధీరేందర్ కుమార్ తెలిపారు. సర్పంచ్ పాకనాటి అనసూర్యమ్మ, వైస్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి, డాక్టర్లు వంశీధర్, ఉజ్వల, శ్రీధర్, చైతన్యకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వరరావు, నాయకులు పాకనాటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కొత్తగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు సంజీవనిగా మారిందని వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని బోగనంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అశోక్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజారోగ్య రంగంలో సువర్ణాధ్యాయానికి నాంది పలికారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీఓ కల్పన, పీహెచ్‌సీ డాక్టర్లు కీర్తి, కృష్ణచైతన్య, సర్పంచ్ సత్యకుమార్, గోపిరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్డు కృష్ణారెడ్డి, దోరసాల మాలకొండారెడ్డి, ముక్లమూరి కాంతారావు, దరిమడుగు కొండలరావు, డబ్బుకొట్టు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



వెలిగండ్లలో హాజరైన రోగులు



డీజీపేటలో వైద్యసేవలను పర్యవేక్షిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

జరుగుమల్లి: జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బెల్లం నిర్మల సత్యన్నారాయణ సూచించారు. మండలంలోని చింతలపాలెం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 348 మందికి పరీక్షలు చేశారు. ఎంపిడిఓ కె.జలజాక్షి, డాక్టర్లు గంగా శిరీషా, పి.సుధాకర్, జి.రేష్మి, ఏ.రాజ్‌కుమార్, సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, సర్పంచి వేల్పుల హరిబాబు, ఎంపిటిసి కసుకుర్తి మల్లీశ్వరి, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సీతారాంపురంలో బారులుతీరిన ప్రజలు



పామూరులో శిబిరాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు



విద్యార్థినికి మందులు అందజేస్తున్న సర్పంచ్, డాక్టర్ భగీరథి



జరుగుమల్లిలో వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ నిర్మల



పీసీపల్లి: మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాసరావు

సమన్వయంతో ముందుకు సాగండి

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రతి బూత్‌లో వైఎస్సార్ సీపీకి మెజార్టీ రావాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో పామూరు మండలంలోని బుక్కా పురం, చింతలపాలెం, తదితర పంచాయతీల పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు పార్టీల కతీతంగా ప్రతి ఒక్కరికీ అందచేసినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వారికి జరిగిన లబ్ధి గురించి ప్రతి ఇంటికి క్షుణ్ణంగా వివరించాలన్నారు. ప్రతి బూత్‌లో మెజార్టీ వచ్చేలా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలోని చేర్పులు, మార్పులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షేత్ర స్థాయి పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులంతా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయా పంచాయతీల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పిలుపునిచ్చారు. మండలంలోని మొగళ్లూరులో మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ ప్రతి గ్రామ సచివాలయం పరిధిలోని పంచాయితీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఈనెల 11 నుంచి పర్యటించాలన్నారు. ఆయా గ్రామాల్లో రాత్రిపూట బస చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ప్రముఖ వైద్యులు పెరుగు మురళీకృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ డి.జనార్ధన్‌రెడ్డి, నాయకులు వై నాగూర్‌యాదవ్, ఎం కోటేశ్వరరావు, కె వెంకట్రామయ్య, పాల్గొన్నారు.



మొగళ్లూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలి

- కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు
- కె.అగ్రహారంలో వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయం ప్రారంభం

పొన్నలూరు: గ్రామాల్లో వైఎస్సార్ సీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు కోరారు. మండలంలోని కె.అగ్రహారం గ్రామంలో వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయ భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. గ్రామాల్లోని పేద ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడటానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నూతన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఏర్పడిన సచివాలయ, వలంటీర్, నూతన ఆరోగ్య వ్యవస్థలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. స్కిల్ స్కాంతో పాటు అనేక పనుల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడి వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకున్న చంద్రబాబు బాగోతాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాల్లో వైఎస్సార్ సీపీ పటిష్టంగా ఉందని, మరింత బలోపేతం చేయాలన్నారు. రాబోయే ఆరు నెలలు ఎంతో కీలకమని ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు చిన్న చిన్న బేధాభిప్రాయాలు వీడి కలిసికట్టుగా పార్టీ గెలుపునకు పనిచేయాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కొండపి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే రసూల్, వంగపాటి రామకృష్ణ, ముత్తంగి మహేష్, దాసరి రవి, జెడ్డు కృష్ణారెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, నారపురెడ్డి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



కె.అగ్రహారంలో వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అశోక్‌బాబు

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

టంగుటూరు: స్థానిక 4వ సచివాలయం పరిధిలోని ఆలకూరపాడు రోడ్డులో గల భాష్యం స్కూల్ ఆవరణంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి ప్రసాద్‌బాబు తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సూపర్‌స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండి అన్ని రకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

In the Court of the Senior Civil Judge : Kandukur
O.S.No.38/2021
Daram Sreenu ..... Plaintiff
Vs
Sadineni Srinivasulu ..Defendant
S/o. Ayyavarappa naidu, Hindu, aged about 40 Years Business
R/o Bangaramma temple, Beside Divi Lingaiah Naidu House, Kandukur Town and Mandal, Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. నదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తేది: 06-10-2023** న వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణ లు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్.పవన్ కుమార్
వాది తరపు న్యాయవాది, కందుకూరు.

ప్రతి ఒక్కరి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

కనిగిరి రూరల్: ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ) అన్నారు. మండలంలోని బడుగులేరు పంచాయతిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్, ఎంపీటీసీల అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉన్నత సంకల్పంతోనే దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. తహసీల్దార్ యుపుల్లారావు, ఏఓ ఫ్రాన్సిస్ బాబు, వైద్య శాఖ అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

ప్రకృతి వ్యవసాయం ఎంతో ఆరోగ్యకరం

ప్రకృతి వ్యవసాయంతో పండించి కూరగాయలు ఎంతో ఆరోగ్యకరం, శ్రేష్టమైనవి అని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డిలు అన్నారు. స్థానిక ఏడీఏ కార్యాలయంలో వద్ద ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రెనర్ డీ విజయరాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూరగాయల స్టాల్స్‌ను మంగళవారం పరిశీలించారు.

సీఎంకు సచివాలయ సిబ్బంది కృతజ్ఞతలు

సింగరాయకొండ: గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఊళ్లపాలెం గ్రామ సచివాలయ సిబ్బంది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్రామ సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థతో పరిపాలనను గ్రామ స్థాయికి తీసుకురావడమే కాకుండా లక్షన్నర మందికి ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనసూర్యమ్మ, పంచాయతీ కార్యదర్శి సైదులు కేక్ కట్ చేసి సామంతులకు తినిపించారు. గ్రామ సచివాలయ సిబ్బంది సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ కె.వెంకారెడ్డి, పాకనాటి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ పీవీరెడ్డి, డాక్టర్లు ధీరేందర్ కుమార్, వంశీధర్, చైతన్యకృష్ణ, జె శ్రీధర్, గ్రామ సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



సామంతులకు కేక్ తినిపిస్తున్న పంచాయతీ కార్యదర్శి సైదులు

దేవస్థాన భూములు ఆక్రమిస్తే చర్యలు

పామూరు: దేవస్థాన భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీమదనవేణుగోపాలస్వామి ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి అన్నారు. స్థానిక కందుకూరురోడ్డులోని మదనవేణుగోపాలస్వామికి చెందిన భూములు సర్వేనంబర్ 164/1 లో 13.62 ఎకరాలు, సర్వేనంబర్ 176/2 లోని 13.80 ఎకరాల్లో కొందరు లేఅవుట్‌లు, రోడ్లు వేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం ఆయన క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల ఆక్రమణపై రెవెన్యూ సిబ్బందితో సర్వే చేసి ఆక్రమణలు చేసినట్లు రుజువైతే వారిపై చర్యలకు సిఫార్సు చేస్తామన్నారు. దేవస్థాన భూముల్లో ఎవరైనా ప్లాట్లువేస్తే, అవి చెల్లవని ఎవ్వరూ కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. ఈఓ వెంకట ఆలయ చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, పసుపులేటి రఘురాం ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

- అపస్మారక స్థితిలో ఒకరు

యద్దనపూడి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తిగాయపడి అపస్మారకస్థితికి వెళ్లిన సంఘటన మండలంలోని తిమ్మాపురం హైవేపై జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామానికి చెందిన కంచర్ల పాపారావు, యామర్తి వెంకటప్పయ్య చిలకలూరిపేటలో కూలీ పనులు చేసుకుని రాత్రి ఇద్దరు బైక్‌పై ఇంటికి పయనమయ్యారు. ఈ నేపథ్యంలో తిమ్మాపురంలోని నందివర్ధనం నూలుమిల్లు సమీపంలో రాగానే అదేమార్గంలో వస్తున్న ప్రకాశం జిల్లా కొండెపికు చెందిన సీహెచ్ మాల్యాద్రి ముందు వెళ్తున్న వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టాడు. ప్రమాదంలో ముందు వాహనం వెనుక భాగం పాక్షికంగా దెబ్బతింది, ఆ వాహనంపై ఉన్న ఒకరికి స్వల్పగాయాలు కాగా వెనుక ఢీకొన్న వాహనంపై ఉన్న మాల్యాద్రి తలకు తీవ్రగాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న హైవే పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని 108 వాహనంలో చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఒంగోలు వెళ్లి పింఛను పంపిణీ

జరుగుమల్లి: మండలంలోని వర్ధినేనివారిపాలేనికి చెందిన ఇల్లూరి నాగమ్మ బ్రెయిన్ ట్యూమర్ సమస్యతో ఒంగోలులోని సంఘమిత్ర వైద్యశాలలో గత 20 రోజుల నుంచి చికిత్స పొందుతున్నారు. వలంటీర్ నాగబ్రహ్మయ్య దివ్యాంగుడు అయినప్పటికీ ఆస్పత్రికి వెళ్లి నాగమ్మకు రూ.2,750 పింఛను అందజేశారు. వలంటీర్‌ను వృద్ధురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.



పింఛను పంపిణీ చేస్తున్న నాగ బ్రహ్మయ్య

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
కందుకూరు డివిజన్
90102 24456
Office mail : sakshiongads@gmail.com

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక

పొన్నలూరు: రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు మండలంలోని ముండ్లమూరివారిపాలెం జెడ్పీ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం ఎన్.శివరామకృష్ణ మంగళవారం తెలిపారు. ఒంగోలులోని ఎస్‌పీకేవీ ఓరియంటల్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఎనిమిరెడ్డి రూపశ్రీ, పొంతగాని తిరుమల, నల్లపు అక్షయ్ ఉత్తమ ప్రతిభను ప్రదర్శించడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు కమిటీ వారు ఎంపిక చేశారు. వీరు త్వరలో పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థులను హెచ్ఎంతోపాటు పీడీ గుమ్మా శ్రీదేవి, సర్పంచ్ దగ్గుబాటి లక్ష్మికుమారి, ఎస్ఎంసీ చైర్మన్ కేశవరావు, చక్కా వేశవరావు, గ్రామస్తులు అభినందించారు.